సమాధానం

కోరుకొండ సత్యానంద్

మళ్ళీ నేనీ ఊరు ట్రాన్స్‌ఫర్ మీద వచ్చాను జాయినింగ్ టైమ్ ఇంకా నాలుగు రోజులుంది ఈలోగా ఇల్లూ వాకిలీ చూసుకొని డ్యూటీకి రిపోర్టు ఇచ్చాక సెలవు మీద ఇంటికి వెళ్ళి ఫేమిలీని తీసుకొని రావాలి

డిగ్రీలో క్లాస్‌మేటూ, మంచి మిత్రుడు అయిన ఆనంద్ ఈ ఊళ్ళోనే ట్రాన్స్‌ఫర్ లేని చక్కని ఉద్యోగం చేసుకుంటూ హాయిగా బ్రతుకుతున్నాడు ట్రాన్స్‌ఫర్ ఆర్డర్లు వచ్చి రావడంతోనే వాడికో టెలిగ్రాం ఇచ్చేను రిలీవ్ అయిన వెంటనే బయల్దేరి వాడింట్లో వాలేను వాడు నాకు అభయహస్తం చూపించి నా ఏర్పాట్లన్నీ తనే చూస్తానని అన్నాడు దాంతో సంతృప్తవదనుడనై వాడిని వెంటేసుకొని ఊరి మీద పడ్డాను

వాడికి ఎజ్డీ ఉంది దాని మీద ఇద్దరం తిరుగుతూంటే దార్లో శివాలయం కన్పించింది

వెళ్దామా?' అని వాడ్ని అడిగేను

పద అన్నాడు వాడు

ఎజ్డీ"ని క్రింద మెట్ల దగ్గర పెట్టి ఇద్దరం మెట్లెక్కడం మొదలు పెట్టాం

ఆలయ ప్రాంగణంలోకి అడుగు పెట్టాలంటే ఓ వంద మెట్లెక్కాలి నేనీ ఊళ్ళో పన్జేస్తున్నప్పుడు అప్పుడప్పుడూ శ్రీమతితో కలసి ఈ గుడికి వచ్చేవాడిని

మెట్లెక్కుతుంటే సడన్‌గా నాకో వ్యక్తి గుర్తొచ్చాడు వాడి పేరు కూడా నాకు తెలీదు గానీ వాడో ముష్టివాడు ఓ నలభై మెట్లపైన ఉండే విశాలమైన చప్టా మీద కూర్చొని అడుక్కునే వాడు వాడు అడుక్కునే విధానం, అడిగినప్పుడు వాడి ముఖ కవళికలు, వాడి డబ్బాలో చిల్లర పడుతున్నప్పుడు నా వైపు చూసే కృతజ్ఞతా పూర్వకమైన చూపు నన్నెందుకో ఎంతగానో ఆకట్టుకొనేవి . రచయితనైన నేను వాడ్ని బాగా పరిశీలించడం వల్లనూ, ఒకసారి ఓ ముష్టివాడి పాత్ర కథలో వ్రాయాల్సి వచ్చినప్పుడు వాడినే దృష్టిలో పెట్టుకొని వ్రాయడం వల్లనూ వాడు నాకు గుర్తుండిపోయాడు

అప్పుడు వాడు కూర్చొని అడుక్కొనే చప్టా వచ్చాక నేను వాడికోసం చూసాను వాడక్కడ లేడు

ఆనంద్ మాట్లాడుతుంటే వాడి గురించిన ఆలోచనలను ప్రక్కన పెట్టి ఆనంద్‌తో మాట్లాడ్డం మొదలు పెట్టేను

అప్పుడు మెట్లెక్కుతుంటే ఆయాసం వచ్చేది కాదు ఇప్పుడు ఆయాసం వస్తుందేమిట్రా?

"వస్తుంది మరి సుఖానికి అలవాటు పడిపోయి, శరీరానికి శ్రమనివ్వకపోతే ఆయాసం రాదు మరి? ముందా పొట్ట తగ్గించరా" అన్నాడు నా పొట్టవైపు చూస్తూ ఆనంద్

అవును, నాకీ మధ్య పొట్ట వస్తోంది అందుకు నాకు నేనే బరువు ఫీలౌతున్నాను

కూర్చొని కథలు వ్రాయడం కాస్త తగ్గించి ఉదయం పూట కాస్త పరుగెత్తుతుండు " అని నవ్వేక నేను అలాగే అన్నాను

ఆగుదామా?

"వద్దులే! స్పీడు తగ్గిద్దాం' అని నెమ్మదిగా ఎక్కడం మొదలెట్టాను ఆనంద్ ఏవో మాట్లాడుతున్నాడు

ఇంకో పదిమెట్లుంటాయి అనుకోకుండా నా దృష్టి మొదటి మెట్టుమీద పడింది ఆ మెట్టు మీద వాడు, అదే ఆ ముష్టివాడున్నాడు

ఎందుకో అనుకోకుండా నాకు కొద్దిగా సంతోషం కలిగింది

వాడిని ఆనంద్‌కు చూపించి అన్నాను అక్కడ చూడు, ఆ మొదటి మెట్టుమీద అడుక్కుంటున్నాడు, అప్పుడు నేనీ ఊళ్ళో వర్క్ చేస్తున్నప్పుడు ఇంకా క్రింద కూర్చొని అడుక్కునే వాడు అప్పుడు గుడికి వచ్చేటప్పుడు చూసేవాడ్ని ఎందుకో నాకు వాడంటే వెరి ఇంట్రెస్ట్ వాడ్ని దృష్టిలో ఉంచుకొని ఓ కథలో ఓ కారెక్టర్ని కూడా డెవలప్ చేసాను '

"ఆ కథ పడిందా?" మధ్యలో అందుకొని వెటకారంగా అన్నాడు ఆనంద్.

"పడటమేమిటి? సెకెండ్ ప్రైజ్ వచ్చింది "

"అలాగా, ఏం వ్రాసావేమిటి వాడి గురించి?

'వాడి గురించేం వ్రాయలేదు వాడి బిహేవియర్, ఆకారం, మాటలు ఇవన్నీ ఓ కథలో బెగ్గర్ కారెక్టర్కి తగిలించేను కథ వేరే అయినా వీడికి ప్రతిరూపమే ఆ కారెక్టర్ అన్నాను నేను

"అయితే వీడి గురించి నీకేమి తెలియదన్నమాట

"తెలియడానికి ఏముంది అంతకన్నా?"

అబ్బో! వాడి గురించి చాలా ఉంది చెప్పడానికి . చెప్తే నువ్వు ఆశ్చర్యపోతావ్!"

ఏమిటి?" ఆతృతగా, ఉత్సాహంగా అడిగాను .

'గుళ్ళోకి వెళ్ళొచ్చాక చెప్తాన్లే' అన్నాడు వాడు

వీడొకడు , పెద్ద సస్పెన్స్ క్రియేట్ చేస్తున్నాడు విషయం ఏమి ఉండదేమో!?' ఏమిలేని దాన్ని గొప్పగా చెప్పి ఆ తర్వాత పెద్దగా నవ్వేసే ఆనంద్ అలవాటు గుర్తొచ్చి అనుకున్నాన్నేను. .

మొదటి మెట్టు దాటుతూ వాడి వైపు చూసాను.. మనిషిలో అప్పటికీ ఇప్పటికీ ఏ మార్పూ కన్పించలేదు నాకు వాడు పనిలో వాడు 'బిజీ'గా ఉన్నాడు

కార్తీక మాసం గుడి చాలా రద్దీగా ఉంది . రెండు గంటలు పట్టింది మా పేర అభిషేకం జరిగేసరికి

తిరిగి వస్తూ జేబులోంచి చిల్లర పైసలు తీసి ఓ పది పైసల్ని ముందుగా వాడి సిల్వర్ క్యారేజీలో నే వేసేను వాడి ముఖ కవళికల్లోనూ, కళ్ళల్లో కృతజ్ఞతా పూర్వక భావం లోనూ కూడా అప్పటికీ ఇప్పటికీ ఏ మార్పూ కన్పించలేదు నాకు చిల్లర ఉన్నంత వరకూ వేసి మెట్లు దిగిపోయి మోటారు సైకిలు దగ్గర ఆగాం

'ప్రసాదం తిను. అని ఆనంద్ నా చేతికి ఓ కొబ్బరి ముక్కను ఇచ్చి వాడూ నోట్లో వేసుకున్నాడు

కొబ్బరి ముక్క నములూ్త "ఇప్పుడు చెప్పరా ఆనంద్. వాడి గురించి" అన్నాన్నేను

ఏమిట్రా, అంత ఇంట్రెస్ట్‌గా అడుగుతున్నావ్, కథ గాని వ్రాస్తావేమిటి?

"అదేం కాదు గానీ, చెప్పరా'

ఆనంద్ చెప్పడం మొదలు పెట్టాడు

అది సంధ్యా సమయం సూర్యుడు ఎర్రగా మెరుస్తున్నాడు గాలి రివ్వున వీస్తుంది . ' ఆనంద్ అలా చెప్పుకు పోతున్నాడు

"ఒరే ఒరే ఏమిట్రా చెప్తున్నావు?"

మరి మీ కథలు వ్రాసేవాళ్ళు కథల్ని ఇలాగే మొదలు పెడ్తారు కదరా'

ఇంక చాల్లే చెప్పరా' '

'అయితే విను వాడి పేరు అప్పల నరసింహం వాడి ఉద్యోగం చిన్నప్పటి నుండి అడుక్కోడమే! ఈ గుడి కట్టిన కొన్నాళ్ళకు వాడు ఈ గుడి దగ్గరకు వచ్చాడు వాడిప్పుడు ఇక్కడున్న ముష్టివాళ్ళందరికీ హెడ్డు, పైగా. డబ్బున్న వాడూను . అందుకే మొదటి మెట్టు మీద కూర్చున్నాడు చిల్లర వ్యాపారం, వడ్డీ వ్యాపారం, సెకెండ్ హ్యాండ్ బట్టల వ్యాపారం, చిత్తుకాగితాలు, పాల కవర్ల వ్యాపారం ఇలా చాలా వ్యాపారాలున్నాయి వాడికి నాకు లేని స్వంత ఇల్లు వాడికుంది . ఈ మధ్యనే వాడి కూతురికి

ఘనంగా పెళ్ళి చేసాడు వాడి వ్యాపారాల్లో అల్లుడు సాయం చేయడం మొదలెట్టాడు వాడిక్రింద ఈ వ్యాపారాల్లో పాతిక మంది పైగా ఉన్నారు ఇది కార్తీక మాసం కాబట్టి ఈ టైమ్‌లో మనకు కన్పించాడు గానీ, మామూలు రోజుల్లో అయితే వాడి దర్శనం ఉదయం రెండుగంటలు, సాయంత్రం రెండు గంటలు మాత్రమే! హమ్మయ్య! అని వెటకారంగా ఆయాస పడుతూ ఆగాడు ఆనంద్

'ఏరా, ఆశ్చర్యపోతున్నావా? లేక ఏదైనా కథ వ్రాద్దామని ఆలోచిస్తున్నావా? మళ్ళీ ఆనందే అన్నాడు

"అదేం కాదురా, ఆ మధ్య ఓ పత్రికలో ఇలాంటి డబ్బున్న ముష్టివాడి కథ ఒకటి వచ్చింది ఇప్పుడు ఆ కేరక్టరు కళ్ళకు కన్పిస్తుంటేనూ ఆనందంగా ఉందా? ఇంక ఆ విషయం వదిలేసి నడు, ఇంటి కోసం గాలిద్దాం .! నీ కొంప కాదు గానీ చలిగాలికి రొంప పట్టేస్తుంది నాకు ఇప్పటికే ఇక్కడ రెండు గంటలు పైగా టైమై పోయింది " అని ఎజ్డీ స్టార్ట్ చేసాడు

నేను మాత్రం ఆలోచిస్తూనే ఉన్నాను

చిన్నవో పెద్దవో అన్ని రకాల వ్యాపారాలుండి, మామూలుగా బ్రతికే అవకాశాలుండి హాయిగా ఉండకుండా ఇంకా ఆ ముష్టి బ్రతుకే బ్రతుకుతాడెందుకు వాడు?

ఇందాకట్నుండీ అదే ప్రశ్న నా మెదడును తొలిచేస్తోంది

ఆనంద్‌ని అదే అడిగాను ఆ సాయంకాలం తాజ్ లో కాఫీ త్రాగుతూ

ఆనంద్ నవ్వేడు

ఈ ప్రశ్న అప్పల నరసింహాన్ని అడుగుదామనుకుంటున్నావా?

అహఁ వాడ్ని అడుగుతానని కాదు , నాకలా అన్పిస్తుంది అన్నాను

"నీకేదైతే అన్పించిందో అదే వాడిని అడిగావనుకో, వాడేమంటాడో తెల్సా?'

ఏమంటాడు? కొంచెం ఆసక్తిగానే అడిగాను

'బాబూ! నీకు సొంత ఇల్లు ఉందా?

ఆనంద్ అలా అడుగుతుంటే నాకేమీఁ అర్థం

ఊహాపోహలు!

స్వర్ణగిరి శిఖరాలకు చేరుస్తుంటాయి!
బలి సదనాలకు పదద్రోస్తుంటాయి
నరుని మానస వైకుంఠ పాళిలో
"నిచ్చెనలవి"

— కె. కిశోరు బాబు
— కె. అశోకు బాబు

సమాధానం

కాలేదు...

"చెప్పరా, చెప్పు... అడిగిన వాటికి అబద్ధం ఆడకుండా సమాధానం చెప్పు!" అన్నాడు ఆనంద్....

"ఉంది, మా ఊర్లో... అద్దెకి ఇచ్చేసాను..." అన్నాన్నేను...

"ఏదైనా మోటారు సైకిలుందా?"

"ఉంది... స్కూటరు..."

"నీ దగ్గిర ఎంత బంగారం ఉంది?"

"మా ఆవిడ నగలు మొత్తం ఇరవై తులా లుంటాయి..."

"ఇంకేమైనా ఆదాయం ఉందా!?"

"ఉంది... మా ఊర్లో నాలుగెకరాల పొలం ఉంది.... దాని మీద సంవత్సరానికి పదిహేను, ఇరవై వేలు వస్తుంది..."

"ఇంకా?"

"ఇంకా... నేను కథలు, నవలలు వ్రాస్తుంటాను, వాటి మీద కొద్దిగా వస్తుంది...."

"నీకు ఉద్యోగం ఉందా?"

"ఉంది...."

"జీతం?"

"రెండు వేలు దగ్గర వస్తుంది...."

"ఏం బాబూ? బోలెడంత బంగారం ఉంది, నాలుగెకరాల పొలం ఉంది, దాని మీద మంచి ఆదాయం వస్తుంది, సొంత ఇల్లుంది, దాని మీద అద్దె వస్తుంది, ఇంకా చిన్న చిన్న ఆదాయాలున్న నువ్వెందుకు ఉద్యోగం చేస్తున్నావ్?"

"చేయకపోతే ఎలా?"

"ఏం? ఉద్యోగం మానేసి ఇంకేదైనా చెయ్యొచ్చుగా? లేకపోతే వచ్చే ఆదాయాన్ని సరిపుచ్చుకోవచ్చుగా?"

"ఇంకేం చేయాలి? నాకు ఈ ఉద్యోగమే సుఖంగా ఉంది... మంచి ఉద్యోగం ఉండగా దాన్ని మానేసి ఉన్నదాన్ని సర్దుకుంటూ బ్రతకడం ఎందుకు?"

ఆనంద్ నవ్వేడు... ఈ సారి గట్టిగానే నవ్వేడు.... అది హోటల్ అన్న విషయాన్నే మరచిపోయి....

బిల్లిచ్చేసి బయట పడ్డాం.... బయటికి వచ్చాక అడిగేను...

"ఏరా, అన్ని ప్రశ్నలు వేసి అంత గట్టిగా నవ్వేవు?"

"అక్కడే ఉందిరా నీ ఆలోచనకు, ప్రశ్నకు సమాధానం... వాడ్ని నువ్వు ఈ ముష్టి బ్రతుకు ఎందుకు బ్రతుకుతున్నావ్ అని అడిగితే వాడలాగే అన్ని ప్రశ్నలు వేసి ఆఖర్న...." మీకెలాగైతే ఉజ్జోగం సుఖంగా ఉందో, మీరెలాగైతే ఉజ్జోగం ఇడిసి పెట్టేసి ఒచ్చే ఆదాయాన్ని సర్దుకోకుండా బతకరో అలాగే నేను కూడా ఈ ముష్టెత్తుకోవడం మానేసినా ఒచ్చే ఆదాయాన్ని సర్దుకుంటూ బతకలేను.... అయినా బాబయ్యా ఇక్కడ నేనేటి అలిసిపోతున్నాను? ఈ గుడికాడ అడుక్కోడంలో నాకు బోల్డు సుఖంగా ఉంది బాబయ్యా!" అని అంటాడు వాడు...

నేను ఒకే నిముషం వరకూ మాట్లాడలేకపోయాను...

"అలా అంటాడని నీకెలా తెల్సురా?" అడిగాను నేను....

"వాడి గురించి తెలిసిన కొందరు నీలాగే ఆలోచించి వాడ్ని అలా అడిగినప్పుడు మరి వాడు ఇలాగే అన్నాడు... వాళ్ళలో నేనూ ఒకడ్ని! అందుకే నువ్వలా అడిగితే వాడిలా సమాధానం చెప్తాడని జోస్యం చెప్పగలుగుతున్నాను...." అన్నాడు ఆనంద్....

ఆ తర్వాత నేను ఈ ఊరికి ఫామిలీని తీసుకొచ్చేసాక అప్పుడప్పుడూ ఆ గుడికే వెళ్ళేవాడిని.... అక్కడ అప్పల నరసింహం చాలా సార్లు కన్పించేడు.... వాడు కన్పించిన ప్రతీసారి నాకు ఆనంద్ చెప్పిన విషయాలే గుర్తొచ్చేవి! □

క్రిస్టల్ లైటర్ల సంస్థ నుండి

CRYSTAL®
KITCHEN KNIFE & TABLEWARE CUTLERY

క్లాసీ కట్లరీ ఇదుగో





మీ టేబుల్‌పై స్ఫటికంలాంటి కట్లరీ ఉంచండి— దాని మెరుగు ఎంత సొగసుగా, క్లాస్‌గా ఉందో గమనించండి. బాహుళ్యమైన 108 రకములలో ఏరుకొనుట.

తయారుచేయువారు షార్ప్‌మాక్స్ ఇంజనీర్లు
అజి పారిశ్రామిక ప్రదేశము, క్రిష్టల్ ఎస్టేట్,
రాజకోట—360 003. ఫోన్:87305, గ్రామ్: క్రిష్టల్.
బొంబాయి ఆఫీసు:32, ప్రిన్సెస్‌స్ట్రీట్, బొంబాయి— 400 002.
ఫోన్:294607, 314018.

ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు
ఫోన్స్: 221198
34361
మహావీర్ కంబైన్స్
కాంచన్‌జంగ కాంప్లెక్స్, కింగ్ కోఠి రోడ్, హైదరాబాద్-1